


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

ఆదివారం 29 సెప్టెంబర్ 2024

4 పేజీలు




## పాపానికి ప్రాయశ్చిత్తం జరగాలంటే

# అఖండ దీపం వెలగాలి



**బచ్చు అవినాష్ దేవి చంద్ర**

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** ప్రపంచం నలుమూలల ఉన్న కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత కొన్ని రోజులుగా తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై జరుగుతున్న వివాదానికి ప్రాయ చిత్తంగా 11 రోజులపాటు దీక్షను చేపట్టినట్లు శ్రీ తారా వారాహి లోక కళ్యాణ సేవా భారత్ ట్రస్ట్ ఫౌండర్ & బచ్చు ఫౌండేషన్ చైర్మన్ వచ్చు అవినాష్ దేవి చంద్ర అన్నారు. కల్తీ ప్రసాదం దోషులకు శిక్షలు వేయిద్దాం అంటూ ఈ నెల 23 న శ్రీ వారాహి అమ్మవారి సన్నిధి నుంచి ప్రారంభించిన ఈ యాత్ర అక్టోబర్ 3 వ తేదీ కి పెద్ద తిరుపతి చేరుకుంటుందని చెప్పారు. మార్గ మధ్యంలో హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకున్న అవినాష్ దేవి చంద్ర పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యమో , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుల తప్పిదమో తెలిసో తెలియకో పాపం జరిగిందని అన్నారు. ఈ పాపానికి ప్రాయశ్చిత్తం జరగాలంటే దీపం వెలగాలని అందుకే తాను 11 రోజుల దీక్షతో పాటు అఖండ దీపారాధన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని చేపట్టిన ఈ అఖండ దీపం వెలిగించెందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవినాష్ దేవి చంద్ర అన్నారు.




## నేటి విద్యార్థులే రేపటి భావి భారత

# ఉత్తమ పౌరులు

**ఒకప్పుడు చదువును కొనేవాళ్ళం ఇప్పుడు చదువుకునే వాళ్ళం**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** శనివారం పాలకొల్లులో శ్రీ ఏఎస్‌యన్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొని, మంత్రి రామా నాయుడు విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సరస్వతీ దేవి, కళాశాలదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహాలకు పూలమాల వేసి మంత్రి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి రామానాయుడు మాట్లాడుతూ యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలన్నారు. ఒకప్పుడు చదువును కొనే వాళ్ళమని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా అని ఉచితంగా చదువు కుంటున్నామన్నారు. కార్పొరేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందని ప్రతి యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు,దేశ నిర్మాణంలో యువత బాధ్యత ఎంతో ఉందని యువత ఆలోచన చేయాలన్నారు. కళాశాలలో చదువుకునే భాగ్యం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ముందు చూపుతో తన ఆస్తిని అమ్మి కళాశాలలు స్థాపించి వేలాది మందికి యువతకు విద్యను అందించారన్నారు. ఏపీజే అబ్దుల్ కలామ్,

(మిగతా 2లో..

## తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణల పాపప్రక్షాళనకై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఆలయాల్లో పూజలు

**నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన నేతలు, కార్యకర్తలు**



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ వైయస్ఆర్‌సీపీ నేతలు జగ్గయ్యపేటలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదం విశిష్టతను, టీటీడీ పేరు ప్రఖ్యాతలను మంటగలిపిన చంద్రబాబు పాపాల ప్రక్షాళన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్త వెంకటేశ్వర స్వామివారి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం మన తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని, ప్రతిష్టను దిగజార్చే విధంగా అబద్దాలతో ప్రపంచా నికి తెలియజేశారని, శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవి త్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళన కోరుతూ వైయస్ ఆర్‌సీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనక దుర్గమ్మ అమ్మవారి డైరెక్టర్ నంబూరు రవి, ముస్లిం మైనార్టీ ప్రముఖ నేత ఫిరోజ్ ఖాన్, వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, రాష్ట్ర వక్స్ బోర్డ్ డైరెక్టర్ జుబేర్, (మిగతా 2లో..

# మంత్రి నిమ్మలను కలిసిన ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు

**పాలకొల్లు, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** పాలకొల్లులోని కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమింపబడిన ఉండి మాజీ ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామరాజును మంత్రి రామానాయుడు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.



# హౌసింగ్ బోర్డ్ కాలనీలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబరు 28, మనం బ్యూరో :** శనివారం భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి తల్లిదండ్రులు బంధువులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆలయ కమిటీ పాలకవర్గం అంతరాలయంలోనికి తోడ్కొని వెళ్లగా, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం మండపంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు జిల్లా కలెక్టర్‌కు శాలువను కప్పగా, ఆలయ ప్రధాన అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. నడింపల్లి బంగార్రాజు ఆలయానికి రూ.5 లక్షల విలువ కలిగిన పుంగనూరు జాతి ఆవు, దూడను బహూకరించగా, ఆవు, దూడలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వాటిని ఆలయ గోశాలకు శాస్త్రోక్తంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడింపల్లి బంగారు రాజు, దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సెక్రటరీ కుక్కల బాల, కమిటీ సభ్యులు చెరుకువాడ రంగ సాయి, ఎస్.రామారావు, జ్ఞానపాటి మధుసూదన్ రావు, కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్, ఎండిఎం కోఆర్డినేటర్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణల పాపప్రక్షాళనకై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజలు

(మొదటిపేజీ తరువాయి)



బలుసుపాడు గ్రామ సర్పంచ్ సూరిబాబు, సుబ్బ యిగూడెం గ్రామ సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, మాజీ జడ్పిటిసి చల్లా వైకుంఠ రావు, మాజీ ఎంపీటీసీ కిషోర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత ఉత్తమ పౌరులు

(మొదటిపేజీ తరువాయి)

డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ కడు పేదరికంలో చదివి దేశానికే ఆదర్శనీయులు అయ్యారన్నారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్ట్రానికి పుట్టిన గ్రామానికి మంచి సేవలు అందించాలన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో గంజాయి, మత్తు పదార్థాలను ప్రోత్సహించి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారన్నారు.గత ప్రభుత్వం జాబు క్యాలెండరు అన్నారు కాని ఒక సంవత్సరం కూడా విడుదల చేయలేదని,ఒక డిఎస్సి గాని ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా వెయ్యలేక పోయారన్నారు.గంజాయి, మత్తు పదార్థాలుపై ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తొలి సంతకం 16,500 మంది ఉపాధ్యాయులు భర్తీకి శ్రీకారం చుట్టామన్నారు.రానున్న అయిదు ఏళ్లలో యువతీ, యువకులకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పించడం ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యత తీసుకుటుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్ళినా మిమ్మల్ని ఎన్నుకున్న పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు చెప్పండి అని అంటున్నారని, ఈ ఘనత మీదేనని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో 14 లక్షల కోట్లు అప్పులు పెట్టి వెళ్ళినా, యువతకు విద్యా, స్కిల్ డెవలప్మెంటు,ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఏటువంటి లోటు లేకుండా చూస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి రాజ రాజేశ్వరి, అధ్యాపకులు, నాయకులు జీవి, పేచ్చెట్టి బాబు, సి ఐ రజని కుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




**మైలవరం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** భారత ప్రభుత్వ యువజన సర్వీసులు క్రీడల శాఖ వారి ఆదేశాల మేరకు స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూచనలతో "స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత" వారోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్థానిక పట్టణములో రైతు బజార్‌లో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రైతు బజార్ ఈ.ఓ. పి.చిట్టి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చివేయడం ద్వారా ప్రజల్లో ప్రతి ఒక్కరూ చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరు క్లీన్ ఇండియా కోసం కృషి చేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు "స్వభావ - స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత "పై ప్లెడ్జ్ చేశారు, అనంతరం బ్యానర్లు, ఫ్లకార్డ్స్ పట్టుకొని ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఈ.ఓ. పి.చిట్టి బాబు, ఎస్.ఎస్.యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ .బి.శివహరి ప్రసాదు, ఏరోస్పేస్ విభాగపు ఎన్.ఎస్.ఎస్ ఇన్ ఛార్జ్ అశుతోష్ శుక్లా, మై భారత్ పోర్టల్ ద్వారా రిజిస్టర్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి పోలవరం నిర్వాసితుల సమస్యలు



**కుక్కునూరు, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** కుక్కునూరు మండలంలో పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, పరిహారం ఏళ్ళు గడుస్తున్న ఇప్పటివరకు నిర్వాసితులు చెల్లించలేదని, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో శనివారం నాడు నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను కలిసి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు స్పందిస్తూ ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి నిర్వాసితుల పరిహారం, నియోజకవర్గం అభివృద్ధి గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లామని, పోలవరం నిర్వసితుల పరిహారం మంజూరు చెయ్యాలి అని, అలానే సర్వే పూర్తి అయి ఏడు సంవత్సరాలు దాటినా గత ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదు. కనుక మళ్ళీ సర్వే చేపట్టి గ్రామాలు ఖాళీ చేసేనాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు పరిహారం అందేలా కృషి చెయ్యాలి అని, గతం లో 2006-2012 మధ్యలో సేకరించిన భూముల రైతులుకు న్యాయం చెయ్యాలి అని, అలానే నియోజకవర్గం రహదారులు మౌలికసదుపాయాలు మెరుగుపరిచి అభివృద్ధి చెయ్యాలి అని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామనీ దానికి సీఎం కూడా సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా కుక్కునూరు కూటమి నాయకులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు .ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు నిర్వసితుల సమస్యల పై వినతిపత్రం ఇచ్చిన వారిలో జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, మోదుంపురపు వెంకన్నబాబు, తాండ్ర రవి ప్రసాద్, ఆవుల శ్రీను, కుక్కునూరు సీతా రామయ్య , మేడిపల్లి వీరబాబు, ముదిగొండ రఫీ తెదేపా నుండి గాడిద రాంబాబు, షైక్ ముబారక్, గాడిద వెంకన్నబాబు, అర్జా బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

- ఒక రోజు దీక్షలో తుమ్మలపల్లి రమేష్
- దీక్ష విరమింపజేసిన ఎం.పి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్

**జగ్గంపేట, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట తిరుపతి లడ్డూ అపవిత్రతకు కారణమైన జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లడ్డూ వివాదంపై ఆలయాల్లో చేస్తున్న ప్రత్యేక నిరసన పూజలకు మద్దతుగా గండేపల్లి మండలం తాళ్లూరు మఠం లో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక నిరసన పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ మెట్లను శుభ్రముగా కడిగి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువులు మనోభావాలను దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్తీ నెయ్యితో దేశంలోనే కాదు ప్రపంచ దేశాలతో సైతం పేరు ప్రఖ్యాతలుగాంచిన తిరుపతి వెంకన్న ప్రసాదమైన లడ్డులో కలిపి భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన ఈ పనిపై జగన్మోహన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో ఏ మతాన్ని అయినా ఏ భగవంతుడు నైనా ఆరాధించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ఎవరి మతాన్ని వాళ్ళు కాపాడుకుంటారన్నారు. పవన్ కళ్యాణ్ ఒక మతానికి కాదని మానవతా వాదని అన్నారు. ఆయన క్రిస్టియన్, ముస్లిం, హిందూ మతాలను సమానంగా చూసే వ్యక్తి అన్నారు. కొంతమంది వ్యక్తులు పవన్ కళ్యాణ్ హిందూ మతానికి మాత్రమే అన్నట్టుగా మాట్లాడుతున్నారని అది పొరపాటు అన్నారు. ఇప్పుడు హిందూ మతంపై జరిగిన సమస్యపై వెలిగిత్తిని ఆయన ఏ మతానికైనా సమస్య వచ్చినప్పుడు నిలబడగల సత్తా ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. హిందువు లకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు వెంటనే కారకులైన వారిపై చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేవాలయాల్లో పూజలుతో సరిపెట్టుకునే హిందువులు ఏం చేస్తారు అనుకోవడం పొరపాటు అన్నారు. పూజలు మాని రోడ్లపై బైఠాయించే పని తెచ్చుకోవద్దని కోరారు.సాయంత్రం కాకినాడ



పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ రమేష్ కు సంఘీభావం తెలిపి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దీక్ష చేస్తున్న రమేష్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో జగ్గంపేట నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను,తోరాటి వెంకన్న,ఇల్లపు రామ్ ప్రసాద్, పులిసి ఐరాజు, ఎల్లపు దొరబాబు,నల్లల శివ,సింగులూరి రామ్ దీప్, పితాని వీరబాబు,సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, దొడ్డ శ్రీను,మేడిబోయిన బ్రదర్స్,ఆరుగోళ్ళు రామిరెడ్డి,దూది శ్రీను,మరిసే రామకృష్ణ,గంధం ప్రభాకర్ ఆరినే రాజేష్,మాదారపు వీరబాబు, మేక వీరబాబు,మొగిలి గంగాధర్,కాకిలేటి బాబ్జి, గోకేడ ప్రసాద్, డాక్టర్ నాని,గంటా నాని,ఎంపీటీసీ చక్ర రావు,ఎంపీటీసీ గోకేడ రాజా, కాయల మణికంఠ, పాలెం బాబి, గంధం శ్రీనివాస్, సింహాద్రిపురం నాని, సుంకర శ్రీనివాస్, దినేష్ నార్ల, బోండానంది బాబు,నాగు రేపూరి శ్రీనివాస్,బచ్చుల రాజు, కోలమూరు బుజ్జి, ఆది, జనసేన బిజెపి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## రుద్రంకోటలో "ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ"



**వేలేరుపాడు, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** మండలంలోని రుద్రం కోట గ్రామంలో కూటమి ప్రభుత్వం 100 రోజులకు నిర్వహిస్తున్న "ఇది మంచి ప్రభుత్వం"గ్రామసభ కూటమి నాయకులు, అధికారులు గ్రామస్థుల సమక్షంలో పంచాయితి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. పంచాయితీ సెక్రటరీ దావిద్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి 100 పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి కరపత్రాలు స్టికర్లు అతికించడం జరిగింది.అదేవిధంగా క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రభుత్వం చేసే కార్యక్రమాలు మరియు స్వచ్ఛత హే కార్యక్రమం ద్వారా 2047 సంవత్సరం నికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలతో సలహాలతో ముందుకు సాగాలని అన్నారు.అదేవిధంగా అక్టోబర్ 2 వ తేదిన గ్రామంలో గ్రామస్థుల సమక్షంలో అర్హులైన వారి కొత్త పింఛన్ల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శవిలి సుభాష్ చంద్రబోస్, క్రాంతి కుమార్,అమరవరపు వెంకన్న, సారే బాబ్జీ, శవిలి శివ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో పేద వృద్ధులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు



**పాలకొల్లు, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** పేదలకు, నిస్సహాయులకు సేవ చేయడం ద్వారా దైవాన్ని దర్శించుకోగలమనే పెద్దల మాటలను ఆదర్శంగా తీసుకుని వాకర్స్ క్లబ్, పాలకొల్లు అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని వాకర్స్ క్లబ్, పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు అన్నారు. వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన 11 మంది నిరు పేద వృద్ధులకు 50 వేల రూపాయల తో కంటి శస్త్ర చికిత్సలు చేయించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పొతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, జవ్వాజి కళ్యాణ్, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై చర్చ




**గాంధీనగర్, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో "బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం - నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా నిలుస్తుంది,;;అది సృజనాత్మకత & సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా;సహాయపడుతుందనే అంశాలను;ప్యానెల్ చర్చించింది.

## విద్యార్థులకు ఐ.టి ఇండస్ట్రియల్ పర్యటనల ద్వారా సాంకేతిక విజ్ఞానం



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** విద్యార్థులను తరచూ ఐ.టి వంటి ఇండస్ట్రియల్ పర్యటనలకు తీసుకువెళ్లినట్లయితే వారిలోని సృజనాత్మకతను వెలికితీసి సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని బర్రింకలపాడు ఏ.పి.టి.డబ్ల్యు.ఆర్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె.స్వామి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో చదివే 9,10 వ తరగతి విద్యార్తులను పి.అంకంపాలెం గ్రామ సచివాలయానికి తీసుకువెళ్లి ఐ.టికి సంబంధించిన కంప్యూటర్ ద్వారా సాంకేతిక పనులను ఏవిధంగా నిర్వర్తిస్తున్నారు అని ప్రత్యక్షంగా తెలియచేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సిరమయ్య విద్యార్థులకు డిజిటల్ సేవల గూర్చి తెలియచేసి విద్యార్థులకు ఐ.టి వలన ఉపయోగాలను వివరించారు. విద్యార్థులు ప్రత్యక్షంగా సచివాలయంలో జరిగే డిజిటల్ సేవలను చూడటం ద్వారా వారిలో కలిగిన అనుభవాలను చర్చించి,సందేహాలను తీర్చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఓకేషనల్ ట్రైనర్ జి.బాబు ప్రశాంత్,బి.రంగ,వి.లక్ష్మడు, కె.రమేష్ మరియు పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా మల్ల వెంకట మురళి?



**పాలకొల్లు, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** మండలంలోని గవరపేట గ్రామంకు చెందిన టిడిపి నాయకులు మళ్ళ వెంకట మురళికి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా రేసులో ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆశీస్సులు కూడా ఇప్పటికే లభించినట్లు ప్రచారం. మల్ల వెంకట మురళి 1995 నుంచి కూడా తెలుగుదేశం లో ఉంటూ సుదీర్ఘంగా సేవలందిస్తున్నారు. ఎమ్మెల్యే లుగా అల్లు వెంకట సత్యనారాయణ, డాక్టర్ బాబ్జి, తో పాటు ప్రస్తుత మంత్రి నిమ్మల రామానాయుడు గెలుపు కోసం ఈయన కృషి చేశారు. మురళి అన్నగారైన డాక్టర్ మల్ల వెంకట బెనర్జీ అనకాపల్లి లో గవరపేట గ్రామంలోని ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. నిరంతరం తెలుగుదేశం నాయకునిగా సేవలందిస్తున్న మురళికి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తే ఆయన చేసిన సేవలు కు గుర్తింపు కు గుర్తింపు లభించినట్లవు తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత మూడునర్ర సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు మోహన్ పబ్లికేషన్స్ రామచంద్రరావు, ఒగ్గు నాగమల్లేశ్వరరావు, సత్యవతిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్,గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పైతాన్ ప్రోగ్రాంపై ఒకరోజు జాతీయ వర్క్ షాప్



**మైలవరం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం కంప్యూటర్ సైన్స్ విభాగం వారు పైతాన్ ప్రోగ్రాం పై ఒకరోజు జాతీయ వర్క్ షాప్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ళా రవి పైతాన్ ప్రోగ్రాం పై దీని ఆవశ్యకతను వివరించారు. మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పురం శెట్టి రంగారావు ప్రసంగిస్తూ మారుతున్న సమాజంలో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమం ముఖ్య రిసోర్స్ పర్సన్ అయినా కే సతీష్ కుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్, హైదరాబాద్ పైతాన్ ప్రోగ్రాంకి సంబంధించి ఈ ప్రోగ్రామింగ్ వెబ్సైట్ డెవలప్మెంట్ సాఫ్ట్వేర్ ఆటోమేషన్ డెవలప్మెంట్ మరియు డేస్ డేటా విశ్లేషణలో ఈ ప్రోగ్రామింగ్ ఎంతో ఉపయోగ పడుతుందని ఈ ప్రోగ్రాంకు వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం కన్వీనర్ ఎన్ వెంకటాద్రి కంప్యూటర్ సైన్స్ విభాగం వారు పైతాన్ ప్రోగ్రాం ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో కీలకంగా ఉపయోగపడుతుంది అని కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు ఇతర కళాశాలలైన లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్, మిక్ కాలేజ్, ఎన్ఆర్ఐ కాలేజ్, జాకీర్ హుస్సేన్ కాలేజ్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థిని పాల్గొన్నారు.

# కొలికపూడిపై చర్యలు తీసుకోండి



**మైలవరం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** జర్నలిస్టులపై దుర్భాషలాడి, బెదిరింపులకు గురి చేసిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘ నేతలు టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జరిగిన సంఘటన తన దృష్టిలో ఉందని, ఆలోచన చేస్తున్నామని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని అన్నారు. జర్నలిస్టులకు అండగా టీడీపీ ప్రభుత్వ ఉంటుందని, విలేకర్లు ఎవరూ అధైర్య పడొద్దని అన్నారు. కార్యక్రమంలో ఏపిఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు, ఉపాధ్యక్షుడు మరకాల గోపి, ఏపియూడబ్లూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, కె.వెంకట్రావు, విలేకర్లు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఉప కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రంబాల రమేష్



**కాట్రేనికోన, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** అరసవిల్లి దేవస్థానం నందు అసిస్టెంట్ కమీషనర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉప కమీషనర్‌గా నియమితులైన రమేష్ బాబు భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాకినాడలో దేవాదాయ శాఖ ఉప కమీషనర్ కార్యాలయం నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య జనరల్ సెక్రటరీ, ఉప్పూడి సర్పంచ్ రంబాల రమేష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బుకే అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఉప కమీషనర్‌గా నియమితులైన రమేష్ బాబు గతంలో అన్నవరం దేవస్థానం నందు పనిచేశారు. జిల్లా లోని పరిస్థితులు పట్ల అయన కు అవగాహన ఉంది.

## జీలుగుమిల్లి జగదాంబ ఆలయంలో

# వై.సి.పి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారానికి పాపప్రక్షాళన జరగాలని జగదాంబ అమ్మవారికి పూజలు

**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** తిరుమల తిరుపతి లడ్డూపై జరుగుతున్న అసత్య ప్రచారానికి పాపప్రక్షాళన జరగాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని జగదాంబ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వై.సి.పి నాయకులు, కార్యకర్తలు. మండల వై.సి.పి అధ్యక్షులు సందా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని పవిత్రతను కాపాడాలని పాప ప్రక్షాళన జరగాలని కోరారు. ఈ సందర్భంగా వై.సి.పి నాయకులు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను,స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టిటిడి పేరు ప్రఖ్యాతులను, శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్దాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడు తిరుమలను, తిరుమల లడ్డూను, శ్రీవేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు ఆయన చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వై.సి.పి అధినాయకత్వం పిలుపుమేరకు జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలుపరచాలని తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలు,దేవుళ్లపై దుష్ప్రచారం చేస్తూ మతాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాలు ఎవరు చేసినా భగవంతుడు చూస్తూ ఊరుకోడని దుష్ప్రచారం చేసే వారందరి సంగతీ తప్పకుండా ఆ దేవుడు చూస్తాడని వై.సి.పి నాయకులు తెలిపారు. అనంతరం డా.వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వై.ఎస్.ఆర్, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి సోమగాని శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు బొదా శ్రీనివాసరెడ్డి, వై.సి.పి సచివాలయ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, సున్నం సురేష్, బి.ప్రేమ్ కుమార్, తగరం రాంబాబు, గంధం బోస్, చిట్టిబొమ్మ శ్రీను,ఉప్పల రాం పండు, బోడిక భోగేశ్వరరావు, కొప్పుల సత్యనారాయణ, కుమ్మరి టోనీ, కుంజా చిన రాముడు, వంక రామకృష్ణ, మామిళ్ళ కనకరాజు, కుసుమ వెంకట్, కొప్పుల ప్రసాద్, మొగమాటం మంగరాజు, పంబి సాయి గౌతమ్, కక్కిరాల చక్రి, షామిల్ బాషా, జంగా గణపతి, హనుమకొండ రామకృష్ణ, మనికే సత్తిబాబు, వేముల వెంకటేశ్వరరావు, కూకటి జగదీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో కమిషనర్ తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం



## నగర పంచాయతీ సమావేశం బహిష్కరణ



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో నిర్వహించే అభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ రవికుమార్ ప్రోటోకాల్ పాటించకుండా చైర్ పర్సన్‌ని కౌన్సిల్ సభ్యులను అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తూ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం శనివారం చైర్ పర్సన్ గండేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో ఏ జెండాలోఅంశములను చదువుతుండగా పలువురు సభ్యులు అడ్డుకొని కమిషనర్ ప్రోటోకాల్ ఎందుకు పాటించడం లేదో తెలపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు పట్టణ పరిధిలో వీధిదీపాలు ఏర్పాటుకు జూలై నెల సమావేశంలో తీర్మానం చేశామని గత ఏడాది కాలం నుండి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆయా సమావేశంలో కోరుతూ వచ్చామన్నారు ఇటీవల వీధి దీపాలు కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నప్పుడు కౌన్సిలర్లకు ఎందుకు సమాచారం అందివ్వలేదని నిలదీశారు పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ఇలా మాట్లాడారు ప్రోటోకాల్ పై కమిషనర్‌కు అవగాహన లేదని ఆరోపించారు. అలాగే కమిషనర్ ఉద్దేశపూర్వకంగా కావాలని కౌన్సిలర్లను అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4వ. కౌన్సిలర్ బెందుకుర్తి సత్తిబాబు మాట్లాడుతూ స్థానికంగా అన్ని పార్టీల నాయకులను కార్యకర్తలు కలిసి మెలసి ఉంటామని అటువంటి వారి మధ్య పార్టీ పరంగా విభేదాలు సృష్టించేందుకు కమిషనర్ రవికుమార్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కౌన్సిలర్ తోపనిలేనప్పుడు సమావేశం ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు దీనిపై కౌన్సిల్ సభ్యులు మొకుమ్మడి రాజీనామాలు చేస్తామన్నారు.

# ఆవేదన నివేదనల కలపోత జాషువా కవి




**మైలవరం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుర్రం జాషువా కవి 129వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు విచ్చేసి ఉపన్యాసించారు. జాషువా కవి బాల్యంలో ఎదుర్కొన్న వర్ణ వివక్షను వివరించారు. తాను ఎదుర్కొన్న కష్టాలకు చదువుకుంటే పరిష్కారమని బలంగా నమ్మి ఎంతో కష్టపడి చదువుకున్నారు.

సంప్రదాయ చందస్సులో ప్రగతిశీలక భావాలు చెప్పిన మొదటి కవి జాషువా అని పేర్కొన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకులు మెండా దేవానంద్ కుమార్ మాట్లాడుతూ ఎంతో వేదనాభరిత జీవితాన్ని గడిపిన జాషువా భావజాలం గుండె లోతుల్లో నుంచి పొంగి పొర్లిందని పేర్కొన్నారు. వీరి కవిత్వంలో నిరసనము, మూఢాచార గ్రహణము, దరిద్రుల పట్ల సానుభూతి, జాతీయ దృష్టి స్త్రీ జనాభ్యుదయకాంక్ష నిర్మల గంగా ప్రవాహము వలే సాగిపోతుందని పేర్కొన్నారు. కావ్యానికి ప్రాణవాయువుగా సమకాలీన సాంఘిక దురాచారాల దుస్థితిని కళ్లకు కట్టినట్లు వివరించిన కవి జాషువా అని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టుకను జయంతిగా జరుపుకోవడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# యువత డ్రగ్స్‌పై అవగాహన కలిగివుండాలి





## ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో యువత ఎక్కువగా మాదక ద్రవ్యాల వైపు చూడడంతో పెడ త్రోవ పడుతున్నారని దానిని నివారించేందుకు స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ భాగంగా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో యువతకు అవగాహన కార్యక్రమం ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కళాశాలలో కమిటీలు ఏర్పాటు చేసి మానిటరింగ్ చేసే విధంగా కమిటీలు పని చేస్తాయని, ఈ విషయంలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములు చేస్తామని తెలిపారు. ఎక్కువగా ఈ వయసులోనే యువత మాదక ద్రవ్యాల వైపు మల్లుతున్నారని దాని నియంత్రించడానికి ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అటు పోలీస్ సిబ్బందితోపాటు కళాశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు ఈ అవగాహన కలిగి ఉండాలని నియంత్రించే దిశగా పయనించాలని తెలిపారు. అంతకుముందు మాదకద్రవ్యాలు వాడకం ద్వారా కలిగే అనర్థాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి వివేకనంద సీఐ అవతారం ఎస్సై సందీప్ కళాశాల యాజమాన్యం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారం ఇకనైనా ఆపండి-తోట నరసింహం



**జగ్గంపేట, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తోట నరసింహం శనివారం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వం ఏర్పడ్డాక, 100 రోజులు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన, హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించి డానికి, డైవర్షన్ పాలిటిక్స్, ఒక్కొక్కటిగా చేస్తూ అందులో భాగంగానే, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం, లడ్డూపై కల్తీ జరిగిందని. విమర్శిస్తూ అందుకు బాధ్యులు గత ప్రభుత్వ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని, బురద జల్లం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. అలాగే తిరుమల క్షేత్ర వ్యవహారాలపై, లడ్డూ ప్రసాదంపై, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తిరుమల దర్శనం పై ప్రభుత్వం, అధికార పక్షం చేస్తున్న, దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని మాజీ మంత్రి, కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, సమన్వయ కర్త తోట నరసింహం హితవు పలికారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి, పిలుపు మేరకు, గండేపల్లి మండలం తాళ్లూరు జీయ్యన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి, చంద్రబాబు నాయుడు చేస్తున్న, దుష్ప్రచారపు పాపం నశించాలని కోరుతూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడారు. తిరుమల పవిత్రతను, దెబ్బతీసేందుకే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, కంకణం కట్టుకున్నట్లుగా ఉందని, ఆయన ఆరోపించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం. రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడాన్ని, పాలకులు కుట్రతో అడ్డుకోవడం సరికాదని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. పవిత్ర పుణ్య క్షేత్రం సందర్శనకు వెళ్తామంటే, పోలీసులతో 30 యాక్ట్‌ను ప్రవేశ పెట్టడం, పోలీసులను మోహరించడం ఏమిటి అని, తోట నరసింహం ఆయన ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజక వర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాలి

◆ పవన్ ప్రాయశ్చిత్త దీక్ష కాదు ప్రచ్యాత్తప దీక్షచేయాలి ◆ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి





**ఆత్రేయపురం, సెప్టెంబర్ 28, (మనం ప్రతినిధి) :** కలియుగ దైవం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీవారి లడ్డు వివాదంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈరోజు కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం దర్శనం చేసుకుని అక్కడినుండి తిరుపతి నుండి తీసుకువచ్చిన శ్రీవారి లడ్డూలను తలమీద పెట్టుకుని వెంకటేశ్వర స్వామి గుడి మాడవీధుల్లో ప్రదక్షిణ చేసి అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆలయం బయట మీడియా సమావేశంలో నిర్వహించారు.

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన 100 రోజుల పాలనలో చేసిన తప్పులు కప్పి పుచ్చుకునేందుకు శ్రీవారి లడ్డుపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండపడ్డారు. మీరు సిట్ అంటే కూర్చునే, స్టాండ్ అంటే నించునే సిట్ తో విచారణ చేయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రీవారి లడ్డుపై మీకు నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే ఈ లడ్డు వివాదాన్ని సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాల్సిందిగా కోరారు. అందుకే అప్పుడెప్పుడో కేసీఆర్ కూడా చంద్రబాబు నాయుడుని డర్టీయస్ట్ పొలిటీషియన్ అన్నారని గుర్తుచేశారు. ఇకపై దుష్ట రాజకీయాల ఆపి హిందువు లందరికీ క్షమాపణ చెప్పాలని జగ్గిరెడ్డి కోరారు.

# బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ అవార్డు పొందిన డాక్టర్ అన్విత పుట్టగుంట



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థిగా అన్విత పుట్టగుంట..2019 నుంచి 2024 వరకు వరసగా నాలుగేళ్లు కళాశాలలో అత్యుత్తమ విద్యార్థినిగా నిలిచి, ఓవరాల్ బెస్ట్ స్టూడెంట్‌గా నిలిచిన అన్విత పుట్టగుంట విజయవాడలోని సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థిగా అన్విత పుట్టగుంట జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ కుమార్తె అయిన అన్విత 2019-24 ఎంబీబీఎస్ బ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభావంతురాలైన మెడికోగా గుర్తింపు పొందింది..శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు అన్వితకు మెమెంటో, ప్రశంసాపత్రం అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్విత పుట్టగుంట ను పలువురు అభినందిస్తున్నారు.

# నాటక రంగానికే వన్నె తెచ్చిన మానాపురం





**పాలకొల్లు, సెప్టెంబరు 28, మనం ప్రతినిధి :** కళలకు పుట్టినిల్లు అయిన పాలకొల్లులో జన్మించిన మానాపురం సత్యనారాయణ నాటక రంగానికే వన్నె తెచ్చారు అని చెప్పొచ్చు. 200నాటిక ప్రదర్శనలిచ్చి చరిత్ర సృష్టించారు. ఎన్నో పురస్కారాలు సొంతం చేసుకున్నారు.మానాపురం నాటక రంగం జీవిత చరిత్ర వివరాలిలా వున్నాయి. మానాపురం వెంకట నారాయణ, అమ్మాజీ దంపతులకు ఆగష్టు 25,1964లో మానాపురం సత్యనారాయణ జన్మించారు. 1982వ సంవత్సరంలో పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి కళాశాలలో ఇంటర్ మీడియాపై చదువుతుండగా ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ సోదరుడు కోడి లక్ష్మణరావు దర్శకత్వంలో కోహినూర్ అనే నాటికలో విద్యార్థి నాయకునిగా నటించి నాటకరంగ ప్రవేశం చేసారు. చింతామణి నాటకంలో శ్రీ హరిగా, సాయిబాబా మహత్యంలో సాయిబాబాగా, రామకృష్ణ పరమహంసలో



స్వామి వివేకానందగా, చిల్లరకొట్టు చిట్టెమ్మ నాటకంలో సీతయ్యగా దాదాపు 200 నాటిక ప్రదర్శనలు చేసారు. ప్రముఖ సినీ దర్శకుడు కోడి రామకృష్ణ సినిమా దర్శకుడు అయ్యాక 1983లో స్థాపించిన లలిత కళాంజలి నాటిక అకాడమీలో 25 సంవత్సరాలు పరిషత్ నిర్వాహకునిగా, నాటికలు ఎంపిక చేసే ప్రాథమిక పరిశీలనాధికారిగా సేవలు అందించడం జరిగింది. 2008 సంవత్సరంలో పాలకొల్లు కళా పరిషత్ స్థాపించి 15 సంవత్సరాలు గా పాలకొల్లు లో జాతీయ స్థాయి నాటికల పోటీలను నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని 52 నాటిక పరిషత్ లకు 102 సార్లు న్యాయ నిర్ణేతగా, 80 సార్లు ప్రాథమిక పరిశీలనా జడ్జిగా విధులు నిర్వహించడం జరిగింది. 2010, 2019, 2023 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన నంది నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం జరిగింది.పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ వారిచే తెలుగు రంగస్థల దినోత్సవ పురస్కారం, ఉగాది పురస్కారం అందుకున్నాను. కోడి రామకృష్ణ పురస్కారం, దాసరి నారాయణరావు ప్రతిభా పురస్కారం, వినాల్సి గోవింద రావు పురస్కారం, పుచ్చలపల్లి సుందరయ్య పురస్కారం, ఎన్టీఆర్ పురస్కారం, శ్రీ కృష్ణ దేవరాయ పురస్కారం అందుకున్నను.

# మన ఇల్లు మన గౌరవం గ్రామసభలో ఎంపీడీవో మల్లీశ్వరి



**ముదినేపల్లి, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** గత ఐదు సంవత్సరాల్లో వివిధ దశల్లో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని ముదినేపల్లి మండల ప్రత్యేక అధికారి పి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో మనఇల్లు-మనగ్రామం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడాలిలో 64 మందిలో ఇద్దరు మాత్రమే ఇంటి నిర్మాణాలు చేశారు. 62 మందికి ఇంటి నిర్మాణానికి మంజూరైన నిర్మించుకోలేదన్నారు. అటువంటి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రామసభలో ఎంపీడీవో పి.మల్లేశ్వరి, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహా రావు, పంచాయతీ కార్యదర్శి సంగమయ్య, వీఆర్వో మురళి, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకి ప్రాక్టికల్‌గా వివిధ రకాల ఎఐ ప్రాజెక్టులపై అవగాహన



**మైలవరం, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా ఎఐ & ఎమ్ ఎల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు మరియు ఐఒటి నందు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్షాపు లో రీసోర్స్ పర్సన్‌గా యస్ లాబ్స్ సీఈఓ పి.అశోక్ చక్రవర్తి హాజరయ్యి విద్యార్థులకి ప్రాక్టికల్ గా వివిధ రకాల ఎఐ ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్.కె.అప్పారావు, విభాగాధిపతి ఎస్.జయప్రద, అధ్యాపకులు మరియు ఎఐ & ఎమ్ ఎల్ మూడవ సంవత్సర విద్యార్థులు హాజరు అయ్యారు.

# సంఘం అంతా ఒకటిగా ఉంటే ఏదైనా సాధించవచ్చు-రెవ డా. పండు మద్దీల




**ముదినేపల్లి, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** సంఘం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని రేవ డా పండు మద్దిల అన్నారు ముదినేపల్లి హోసన్న విశ్వాస మందిరంలో మండల పాస్టర్ల ప్రథమ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న సంఘ సభ్యులకు ఆపన్న హస్తం అందించాలన్నారు. సంఘం అధ్యక్షులు పాస్టర్ జె సుధాకర్ మాట్లాడుతూ చర్చి నిర్మాణం చేసుకుంటే 5వేలు, వైద్యానికి 3వేలు, సంఘసభ్యులు మృతి చెందితే 2వెలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి నిత్యవసరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పరిసర గ్రామాలలో పాస్టర్లు, సంఘస్తులు, సంఘపెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రసాద్, రాజ్ కుమార్, బండి ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ది దారులు సకాలంలో ఇల్లు నిర్మించుకోవాలి

హౌసింగ్ డి.ఇ.త్రిమూర్తులు






**పాలకొల్లు, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** లబ్ది దారులు సకాలంలో ఇల్లు నిర్మించు కోవాలి అని హౌసింగ్ డి ఇ త్రిమూర్తులు అన్నారు. పాలకొల్లు అర్బన్‌లో శనివారం "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా మన ఇల్లు మన గౌరవం ప్రోగ్రామ్ మీద హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, హౌసింగ్ డిఈఈ ఆర్ త్రిమూ ర్తులు ఆధ్వర్యంలో సహాయక ఇంజినీరు (గృ)తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సద స్సులో డి ఈ త్రిమూర్తులు, కమీ షనర్ విజయ సారధి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, మెప్మా సిబ్బంది, మున్సిపల్, సచివాలయ వార్డ్ అమినిటీఎస్ తదితరులు పాల్గొన్నారు.

# కవిరత్న డా.బాలచందర్‌ను సత్కరించిన కళాగౌతమి సారస్వత పరిషత్




**పెనుమంట్ర, సెప్టెంబర్ 28 మనం న్యూస్ :** గుఱ్ఱం జాషువా జయంతి వేడుకల సందర్భంగా పెనుగొండ యస్‌వికెపి & పి.వి.జూనియర్ కళాశాల తెలుగు శాఖాధిపతి ఏజియమ్‌సి కన్వీనర్ ప్రముఖ కవి డా.బాలచందర్‌ను కళాగౌతమి సారస్వత పరిషత్ గుఱ్ఱం జాషువా పురస్కారంతో సత్కరించింది. రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో నవయుగ కవిచక్రవర్తి గుఱ్ఱం జాషువా జయంతి వేడుకల సందర్భంగా ఆయన ప్రధాన వక్తగా హాజరై జాషువా జీవిత విశేషాలు కావ్యాలు గురించి ఉపన్యసిస్తూ తాను రచించిన జాషువాను గూర్చిన పాటను గజల్ ను పాడి సభను రంజింప జేశారు కళాగౌతమి తెలుగు సారస్వత పరిషత్ వ్యవస్థాపకులు అధ్యక్షులు డా.వేంకట సత్యనారాయణమూర్తి ప్రధాన కార్యదర్శి డా. ఆదిత్య రమాదేవి అధ్యక్షుడు డా.పివిబి. సంజీవరావు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చుండూరి ఫణికుమార్ విద్యార్థులు బాలచందర్ ను జాషువా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలచందర్ ను కళాశాల పాలకవర్గం ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.